# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి :02   సంచిక :59   సోమవారం   24-11-2025   పేజీలు:4   వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## సోమవారంసీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందజేత



**మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత**

క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 23 :- సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు లబ్ధిదారులు షేక్ లతీబా భర్త బాల సైదా, రామావత్ సక్రు తండ్రి బొజ్జ, కొమరబోయిన అచ్చమ్మ భర్త కాశయ్య, పేరూరి వీరబాబు తండ్రి సైదులు లకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటి వరమని హాస్పిటల్లో అత్యవసరమైన వైద్య చికిత్స పొందిన పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున మా తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి, సైదులు, నాగయ్య, శేషు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక.



**అండర్ - 19 క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలకు కోదాడ క్రికెట్ అకాడమీకి ముగ్గురు క్రీడాకారులు ఎంపిక.**

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- 59వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే అండర్ - 19 క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలకు కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అండర్ 19 విభాగంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఆల్‌రౌండర్ భుక్య చందు, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ మరికంటి భువన్ సాయి, ఫాస్ట్ బౌలర్ ఓరుగంటి సాయిష్ ఎంపికైనట్లు కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిఖ్ తెలిపారు. వీరు ఈ నెల 24 నుండి సికింద్రాబాద్ వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంలో జట్టుకు ఎంపికైన ఆల్ రౌండర్స్ ప్రదర్శించిన కృషి, క్రమశిక్షణ, నిబద్ధతను ప్రత్యేకంగా మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ ప్రశంసించారు. కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిఖ్ పాత్రను ప్రస్తావిస్తూ, కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్ కృషి ఈ ముగ్గురు క్రీడాకారులు ఎన్నో నెలలుగా నిరంతర సాధనతో తమ ప్రతిభను మెరుగుపరుచుకున్నారు. వీరి ఆటతీరును తీర్చిదిద్దడంలో షేక్ సిద్దిఖ్ చూపిన అంకితభావం నిజంగా అభినందనీయం. ఉదయం, సాయంత్రం ఎలాంటి విరామం లేకుండా పిల్లలతో కఠినంగా శిక్షణ నిర్వహించటం వల్లే ఇవాళ ఈ విజయాలు సాధ్యమయ్యాయి. రాష్ట్రస్థాయిలో కూడా వీరు మరింత మెరుగైన ప్రదర్శన చేస్తారని నమ్మకం ఉందని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ సలీం షరీఫ్, అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, డాక్టర్ నందకిషోర్, సభ్యులు, ఖాజా మియా, జబ్బార్, వేమూరి సతీష్, షేక్ మీరా, తుమ్మల సురేష్, శ్రీకాంత్, బుల్లయ్య, శ్రీను, రవీందర్ రెడ్డి, తదితరులు క్రీడాకారులను అభినందించారు.

## ఎన్నికైన అభ్యర్థులకు ఘన సన్మానం.





**బిజెపి పార్టీ జిల్లా నూతన కమిటీ లో ఎన్నికైన అభ్యర్థులకు ఘన సన్మానం.**

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ నూతన కమిటీ లో ఎన్నికైన అభ్యర్థుల సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికలలో ఎన్నికైన పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి గా వంగవీటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, కార్యదర్శి ఎరగాని కళావతి రాధాకృష్ణ కార్యదర్శి శ్రీను నాయక్ లను శాలవాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని, సభ్యుల మధ్య ఐక్యత సంస్థాగత పెరుగుదలకు కృషి చేస్తామని ఆసక్తి వ్యక్తం చేశారు. శ్రేణుల సహాయంతో జిల్లా అభివృద్ధికి పార్టీ ఉద్దేశాల సాధనకు కృషి చేస్తామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి పురుషోత్తం, సుంకర లింగారెడ్డి, రవి నాయక్, రాధాకృష్ణ, దేవునూరి లక్ష్మి, నాగేంద్ర చారి, గాదరి పుల్లారావు, వంగాల పిచ్చయ్య, అంబటి సుధాకర్ రెడ్డి, కనుమర్లపూడి శ్రీహరి, మీసాల మార్కండేయ, బొమ్మ శ్రీను, సంపేట భాగ్యరాజు, మారుతి కొండయ్య మరియు తదితరులు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు.





అక్షరం ఆరోగ్యం ఆర్థికంతో స్వేరోస్ నెట్ వర్క్ ముందడుగు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో) :- కోదాడ పట్టణ పరిధిలో, నియోజకవర్గ స్థాయిలో ఆదివారం డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలో ప్రతిజ్ఞ దివాస్ లో భాగంగా మండల అధ్యక్షులు పాముల రాకేష్ అధ్యక్షతన రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి అనాధలకు అన్నదానం, శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో, ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెడపకు రవికుమార్ స్వేరో, మాతంగి ఏసుబాబు, కొండపల్లి శ్రీకాంత్, మోహన్ కుమార్, పాముల శంబయ, పైడిపల్లి సాగర్, పాముల వెంకన్న, జ్యోతిరాణి, కాంపాటి వీరస్వామి, గోపాలస్వామి, తదితరలు పాల్గొనడం జరిగింది.

## కాపుగల్లు లో డాక్టర్ ప్రవీణ్ కుమార్ బర్త్ డే కేక్ కట్ చేసిన స్వేరోస్.






క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, కాపుగల్లు. నవంబర్ 23 ( గురునాథం జిల్లా బ్యూరో ) :-

మాజీ ఐపీఎస్ అధికారి స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా కాపుగల్లులో స్వేరోస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వేరోస్ రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్ మాట్లాడుతూ ఐపీఎస్ ఆఫీసర్ గా గురుకులాల సెక్రటరీగా లక్షల మంది పేదల విద్యార్థుల జీవితాల్లో వెలుగులే నింపిన మహా ఘనుడు ఆర్ఎస్పీ అని, ఆయన స్థాపించిన స్వేరోస్ సంస్థ వివిధ రాష్ట్రాలలో అక్షరం ఆర్థికం ఆరోగ్యం అనే నినాదంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని మహనీయుల ఆశయాల సాధనలో భాగంగా స్వేరోస్ నడుం బిగించిందని తెలియజేశారు. కార్యక్రమంలో స్వేరోస్ విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్ ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ నవంబర్ 23 :-

ఆర్ఎస్ పి అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు అమరవరపు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలోలి బి ఆర్ స్ పార్టీ ప్రధాన కార్యదర్శి స్వేరోస్ ఫౌండర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు మార్చిన, ప్రశ్నించే గొంతుక పేద ప్రజల ఆశాదీపం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడలో రుద్ర బ్లడ్ సెంటర్ లో అమరవరపు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది , ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న మనిషి తన రక్తంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాన్ని కాపాడవచ్చు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వారు రక్తదానం చేయొచ్చు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈ కార్యక్రమంలో15 మంది యువకులు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింద. రక్తదానం అన్ని దానాల కన్నా గొప్పది ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో - లింగ రాజు, సుధీర్, కమలాకర్, రమేష్, శ్రీకాంత్ నాయక్, ఆదిరెడ్డి, నరేష్ గౌడ్, వినోద్, గణేష్, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



# ఎంత మంచి నిర్ణయం..




తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతిని అరికట్టేందుకు, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా.. ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వ్యవసాయ భూముల మాదిరిగా పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' (టైటిల్) ఇవ్వాలని యోచిస్తోంది. ఈ వ్యవస్థలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని ప్రవేశపెట్టడం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే.. సర్వే నంబర్ బ్లాక్ విధానం ద్వారా లేఅవుట్ మోసాలను అడ్డుకోవాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇన్నాళ్లు కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే ఇస్తున్న 'పట్టా' (లేదా టైటిల్) విధానాన్ని ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వర్తింపజేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం.. ఆస్తి యజమానుల పేరు మీద పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తరుచూ వెలుగు చూస్తున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం వంటి సమస్యలను ప్రభుత్వం చాలా గౌరవంగా తీసుకుంది. ముఖ్యంగా ఆస్తి వివాదాలు ఎక్కువై కోర్టులకు ఎక్కుతుండటం, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం వల్లే ఈ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్పుల కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు కలిసి కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో మానవ ప్రమేయాన్ని తగ్గించి.. అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా.. అత్యాధునికమైన 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ టెక్నాలజీ గొప్పతనం ఏంటంటే.. ఒకసారి ఆస్తి వివరాలు ఇందులో నమోదైతే, వాటిని మార్చడం లేదా చెరిపివేయడం అసాధ్యం. ఒక వ్యక్తి పేరు మీద ఇప్పటికే రిజిస్టర్ అయిన ఆస్తిని.. మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ సిస్టమ్ అస్సలు ఒప్పుకోదు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు వంటి నిషేధిత జాబితాలోని ఆస్తుల వివరాలను ఈ టెక్నాలజీలో నిక్షిప్తం చేస్తారు. వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే... సాఫ్ట్‌వేర్ వెంటనే తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల పాత్ర లేకుండానే అక్రమాలు ఆగిపోతాయి. డబుల్ రిజిస్ట్రేషన్ల బెడద, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి 'సర్వే నంబర్ బ్లాక్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త సిస్టమ్‌లో.. ఒక సర్వే నంబర్‌లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. ఎంత మిగిలి ఉంది అనే లెక్కలు పక్కాగా తెలుస్తాయి. ఉన్న భూమి కంటే ఒక్క గజం ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా.. సాఫ్ట్‌వేర్ వెంటనే లావాదేవీని ఆపేస్తుంది. రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసే విధానానికి కూడా ఈ కొత్త విధానంలో అడ్డుకట్ట పడుతుంది. వెంచర్లలో రోడ్లు, పార్కులు వంటి మౌలిక వసతుల కోసం స్థలాన్ని కేటాయించకుండా.. ఆ స్థలాన్ని కూడా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. ఇకపై.. లేఅవుట్‌లోని రోడ్లు, పార్కులను ముందే డిక్లేర్ చేసి, మిగిలిన ప్లాట్ల విస్తీర్ణం వాస్తవ భూమికి సరిపోతేనే రిజిస్ట్రేషన్లు జరిగేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనున్నారు. ఈ టైటిల్ విధానం అమల్లోకి వస్తే.. భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద, ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉంది అనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో ఉంటాయి. దీనివల్ల నకిలీ పత్రాలు సృష్టించి అమ్మే ముఠాల ఆటలు సాగవు. ఆస్తి తగాదాలు సగానికిపైగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తున్నది. కొత్త విధానంలో.. ఆస్తి చరిత్రను పూర్తిగా పరిశీలించేందుకు 1983 నుంచి ఉన్న ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) వివరాలను కూడా అనుసంధానించనున్నారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది.. లింక్ డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడం వల్ల ఆస్తి చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

# ఎర్రబెల్లితో ఫోటో పంచాయితీ..



ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుల ఫోటో వివాదంపై బ్రహ్మానందం స్పందించారు. మోహన్ బాబు ఫంక్షన్‌కు వెళ్లేటప్పుడు హడావిడిలో ఉన్నానని, దయన్నతో స్నేహపూర్వకంగానే అలా జరిగిందని వివరించారు. ఇద్దరి మధ్య 30 ఏళ్ల అనుబంధం ఉందని, అపార్థం చేసుకోవద్దని కోరారు. ఆ తర్వాత కూడా ఇద్దరం మాట్లాడుకున్నామని తెలిపారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం - తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావులకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో ఎర్రబెల్లి ఫొటో దిగుదామని అడగ్గా, ఇప్పుడు కాదంటూ బ్రహ్మానందం ఆయన్ని పక్కకి తోసేసి ముందుకు వెళ్లిపోయారు. ఇది వివాదానికి తెర లేపింది. ఎర్రబెల్లిని బ్రహ్మానందం అవమానించారంటూ నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. దీనిపై బ్రహ్మానందం వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఓ వీడియో పంచుకున్నారు."ఇవాళ పొద్దున్నే నిద్ర లేవగానే ఒక వీడియో చూసుకొని నవ్వుకున్నాను. నేను నిన్న మోహన్ బాబు ఫంక్షన్ కి వెళ్ళేటప్పుడు లేట్ అయిందని కొంచెం హడావిడిగా వెళ్తున్నాను. అంతలోకే దయన్న ఎదురయ్యాడు. ఏదో పిచ్చపాటి మాట్లాడుకున్న తర్వాత, 'ఫోటో తీసుకుందాంరా' అంటే.. ఫోటో వద్దని చెప్పేసి నేను చకచక లోపలికి వెళ్ళిపోయాను. చాలా మంది మిత్రులు దాన్ని కొంచెం అపార్థం చేసుకున్నట్టున్నారు. దయాకర్ తోటి నాకు 30 ఏళ్ల సంబంధం ఉంది. మేమిద్దరం మంచి మిత్రులం. నేనంటే ఆయన ఎంతో అభిమానంగా ప్రేమగా చూస్తుంటారు. ఎన్నో మాట్లాడుకుంటాం. ఫ్యామిలీ ఫ్రెండ్స్ లా ఉంటాం" "సరదాగా ఆయనతో నాకున్న చనువుతో, ఉండండి అని చెప్పేసి పక్కకి తోసేసి వెళ్లిపోయాను. నేను ఆయన్ని ఏదో కావాలని తోసేసినట్లు తోటి మిత్రులు, మీడియా మిత్రులు దాన్ని అపార్థం చేసుకున్నారు. ఆ తర్వాత కూడా ఫంక్షన్ లో నేను, ఆయన చాలాసేపు మాట్లాడుకున్నాం. అంతకుముందు మాట్లాడుకున్నాం.. ఫంక్షన్ అయిపోయిన తర్వాత కూడా మాట్లాడుకున్నాం. ఈ రోజు పొద్దున ఆ వీడియో చూసి ఇద్దరం నవ్వుకున్నాం. 'అన్నా తప్పుగా అర్థం చేసుకున్నారు' అని ఆయన నాతో అంటే.. అయ్యో ఇదేంటి ఇలా జరిగిందని నేను అనుకున్నాను. ఆయన్ని ఎక్కడ అపార్థం చేసుకుంటారో అని, ఇందులో అపార్థాలకు తావులేదని క్లారిటీ ఇవ్వలనుకుంటున్నా. దయచేసి తప్పుగా అర్థం చేసుకోకండి. ఇన్ని సంవత్సరాలుగా ఆయనకి నాకున్న అనుబంధంతో ఇద్దరం సరదాగా అలా మాట్లాడుకున్నాం తప్ప, వేరే విధంగా కాదు" అని బ్రహ్మానందం అన్నారు.

# ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే ఎలాంటి వాడైనా టాప్ డైరెక్టర్ అయిపోతాడు



ప్రభాస్, మారుతి కాంబోలో వస్తున్న 'ది రాజాసాబ్' సినిమా సంక్రాంతికి రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా విడుదలైన 'రెబల్ సాబ్' పాట లాంచ్ లో టెక్నికల్ సమస్యలు తలెత్తాయి. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, ప్రభాస్ తో రెండేళ్ల ప్రయాణం, ఆయన కల్మషం లేని మనస్తత్వం గురించి, సినిమాపై అభిమానుల అంచనాలను అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజాసాబ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రూపొందుతున్న ఈ రొమాంటిక్ హారర్ కామెడీ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల విడుదల చేయనున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ అభిమానులను ఆకట్టుకుంది. ప్రమోషన్స్ లో భాగంగా 'రెబల్ సాబ్' అనే ఫస్ట్ సింగిల్ లాంచ్ చేశారు. దీని కోసం హైదరాబాద్ విమల్ థియేటర్లో లాంచింగ్ ఈవెంట్ నిర్వహించారు. అయితే చెప్పిన సమయానికి పాటని రిలీజ్ చేయలేకపోయారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. "అభిమానుల ఫేసుల్లో నవ్వు చూడటం కోసమే అక్కడ కష్టపడుతున్నాం. కష్టం అంటే అది మామూలుగా కాదు.. రక్తం పడుతుంది. అనుకోకుండా కొన్ని టెక్నికల్ ఇష్యూస్ వల్ల సాంగ్ లాంచ్ కొంచెం డిలే అయింది. అన్నీ పర్ఫెక్ట్ గా చేతికి వచ్చే వరకూ టైం చెప్పొద్దని మా వాళ్లకి చెప్పినా.. టైం వేసేసారు. డెఫినిట్ గా మీ అందరూ రేపు పండగకి ఎంజాయ్ చేస్తారు. కాలర్ ఎగరేసుకుంటారు అని నేను చెప్పను. ఎందుకంటే ప్రభాస్ కటౌట్ కి అవన్నీ చాలా చిన్న మాటలు అయిపోతాయి" అని అన్నారు. "మీ మనసులో నుంచి రెబల్ గాడ్ అని, రెబల్ వుడ్ అని ఆయన ఎలా వచ్చారో గాని.. నేను మాత్రం ప్రస్తుతానికి ఆ రెబల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. నన్ను రెండేళ్ల క్రితం ఆయన తన యూనివర్సిటీలోకి జాయిన్ చేసుకున్నారు. నేనేదో చిన్న కాలేజీలో ఎక్కడో చదువుకునేవాడిని. లేదురా.. నీకు టాలెంట్ ఉంది, నా యూనివర్సిటీకిరా అన్నాడు. ఆయన యూనివర్సిటీలో నాకు అర్హత ఉందో లేదో నాకు తెలీదు. కానీ వెళ్లిన తర్వాత మాత్రం, ఆయన్ని అర్థం చేసుకుని.. ఆయన ఫోటో జేబులో పెట్టుకొని పని చేశా. ఆయన ఫోటో జేబులో ఉంటే డెఫినెట్ గా ఎలాంటి వాడైనా సరే టాప్ డైరెక్టర్ అయిపోతాడు. అందులో డౌటే లేదు" "ప్రభాస్ ది కల్మషం లేని మనస్తత్వం. ప్రేమతోనే దగ్గర చేర్చుకుంటాడు. అలాంటి ఆయనతో నేను రెండు సంవత్సరాలు జర్నీ చేశాను. ఆయన మాటలు వింటూ, ఆయనకు దగ్గరగా ఉంటూ, పొద్దున్నే లేవగానే ఆయన వాయిస్ మెసేజులు చూసుకుంటూ ఉన్నాను. అందుకే నేను చాలా చాలా అదృష్టవంతుడని ఫీల్ అవుతున్నా. నేను ఈరోజు మీకు ప్రామిస్ చేస్తున్నాను. 'ది రాజాసాబ్' సినిమా చూసాక మీరు అరిచి అరిచి మీ గొంతులు పోతాయి. ఎందుకంటే ప్రతిరోజు, ప్రతిక్షణం నాకు ఆయన ఆ ఎక్సైట్మెంట్ ఇస్తూనే ఉన్నాడు. అభిమానులను ఊహించుకుంటూ నేను చూసుకుంటున్నా" అని మారుతి చెప్పుకొచ్చారు.

# ఆస్కార్ రేసులో 'మహావతార్ నరసింహ'..




యానిమేషన్ ప్రపంచంలో సంచలనంగా నిలిచిన 'మహావతార్ నరసింహ' ఇప్పుడు ఆస్కార్ నామినేషన్ సాధించి మరో రికార్డు నమోదు చేసింది. హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచి భారీ విజయం సాధిస్తూ ఇప్పటివరకు ₹300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది. నరసింహ స్వామి కథ, ప్రహ్లాదుడి భక్తి, అద్భుత యానిమేషన్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. 98వ ఆస్కార్ అవార్డుల్లో యానిమేషన్ కేటగిరీలో చోటు దక్కించుకోవడంతో భారత యానిమేషన్ రంగానికి ఇది పెద్ద గౌరవంగా మారింది యానిమేషన్ సినిమా థియేటర్లలో పెద్దగా నడవదని చాలామంది చెప్పినా "మహావతార్ నరసింహ" ఆ అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది. హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం చిన్న సినిమాగా విడుదలై కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్‌ని షేక్ ఆడించేసింది. మొదటి రోజు రూ.1.75 కోట్ల నెట్‌తో ప్రారంభమైన ఈ యానిమేటెడ్ మూవీ ఆ తర్వాత కలెక్షన్ల వర్షం కురిపించింది. విడుదలైన 10 రోజుల్లోనే రూ.105 కోట్ల గ్రాస్ వసూళ్లు అందుకుని ఔరా అనిపించింది. అక్కడితో ఆగని ఈ చిత్రం మొత్తం థియేట్రికల్ రన్‌లో రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి యానిమేషన్ ప్రపంచంలో కొత్త రికార్డులను సృష్టించింది. భక్తి, పురాణం, ఆధ్యాత్మికత, భావోద్వేగం, విజువల్ గ్రాండియర్ అన్నింటి కలబోతగా తెరకెక్కిన "మహావతార్ నరసింహ" ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. హిరణ్యకశ్యపుని సంహారం, ప్రహ్లాదుని భక్తి, నరసింహ స్వామి ఆవేశం, ప్రతి ఫ్రేమ్‌లోనూ కనిపించిన డివోషనల్ ఎనర్జీ ఈ చిత్రానికి విపరీతమైన పాజిటివ్ టాక్ తెచ్చింది. జీబ్రాన్ అందించిన సంగీతం, అద్భుతమైన యానిమేషన్‌తో ఈ సినిమా మరింత ఎమోషనల్‌గా అనిపించింది. తాజా సమాచారం ప్రకారం 98వ ఆస్కార్ అవార్డుల్లో యానిమేషన్ ఫీచర్ కేటగిరీలో ' మహావతార్ నరసింహ ' అధికారిక నామినేషన్ దక్కించుకుంది. భారతీయ యానిమేషన్ ప్రపంచానికి ఇది ఒక చారిత్రాత్మక సంఘటన అని సినీ వర్గాలు అంటున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కే హాలీవుడ్ యానిమేషన్ సినిమాలతో పోటీ పడుతూ ఒక భారతీయ యానిమేషన్ మూవీ ఆస్కార్ రేసులో నిలవడం అరుదైన విషయం. ఈ కేటగిరీలో "పాప్ డీమన్ హంటర్స్", "ఇన్ఫినిటీ కాస్టెల్", "డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా" వంటి ప్రపంచస్థాయి యానిమేషన్ సినిమాలు కూడా ఉండటం పోటీలోని తీవ్రతను చూపిస్తోంది. అయినప్పటికీ 'మహావతార్' చిత్రంలో చూపించిన విజువల్ స్థాయి, ఆధ్యాత్మిక ఇతివృత్తం, నిర్మాణ ప్రమాణాలు హాలీవుడ్ రేంజ్‌కు ఏమాత్రం తగ్గలేదు. అయితే ఈ చిత్రానికి ఆస్కార్ దక్కుతుందా లేదా అనేది ఇంకా తేలనప్పటికీ ఈ పరిణామం మాత్రం భారత యానిమేషన్ పరిశ్రమకు ఒక భారీ గుర్తింపుగా చెప్పొచ్చు. అశ్విన్ కుమార్ ఎంతో శ్రద్ధతో, నిబద్ధతతో చేసిన ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌కు రిలీజ్‌కు ముందు పెద్దగా బజ్ లేకపోయినా సినిమా థియేటర్లలో పాజిటివ్ టాక్ తెచ్చుకుని మౌత్ టాక్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. హొంబలే ఫిల్మ్ నిర్మాణ సాహసం, కథ పట్ల దర్శకుడి నమ్మకం, ప్రేక్షకుల స్వీకారం అన్నీ కలిసి "మహావతార్ నరసింహ" భారత సినీ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com